వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించాలి

మంత్రి తుమ్మలకు నేతల వినతి

మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ జాతీయ నాయకులు, సిరిసిల్ల నేతలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని నివారించాలంటూ సిరిసిల్ల సీపీఐ నేతలు మంత్రి తుమ్మలకు వినతిపత్రం అందజేశారు. సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సిరిసిల్ల నాయకులు పంతం రవి, వస్త్ర వ్యాపారులు మండల సత్యం, ఎల్దండి దేవదాస్, బండారి అశోక్ బుధవారం హైదరాబాద్‌లోని చేనేత జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. సిరిసిల్లకు ఆర్డర్లు ఇవ్వక పోవడంతో ఉపాధి లేక నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ సబ్సిడీ, బ్యాంక్ బిల్లింగ్ సమస్యలను పరిష్కరించాలని, యారన్ డిపో సిరిసిల్లలో ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, వస్త్ర ఉత్పత్తుల ఆర్డర్లు ఇవ్వాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించినట్లు పంతం రవి తెలిపారు.

నేతన్న కుటుంబానికి ఆర్థికసాయం

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): సిరిసిల్ల పట్టణంలోని గణేశ్ నగర్‌కు చెందిన నేత కార్మికుడు ఎర్రం కొమురయ్య ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి, తక్షణ సాయం కింద రూ. 2 లక్షల చెక్కును అందజేసి, మాట్లాడారు. నేతన్నల సమస్యలను చేనేత జౌళీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు ఫోన్ చేసి, వివరించినట్లు తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాశ్, నాయకులు సంగీతం శ్రీనివాస్, ఎల్లప్ప, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బండలింగంపల్లిలో బ్లాస్టింగ్

ఎక్స్‌కావేటర్, ట్రాక్టర్ సీజ్

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 13: బండలింగంపల్లిలో అక్రమంగా వ్యవసాయ భూమిలో అనుమతి లేకుండా బ్లాస్టింగ్ చేస్తున్నందున రెండు ఎక్స్‌కవేటర్, ఓ ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తహసీల్దార్ రాంచందర్ తెలిపారు. బుధవారం స్థానికులు అందించిన సమాచారం మేరకు.. వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తే చర్యలు తప్పవని ఎంఆర్‌వో రాంచందర్ హెచ్చరించారు.

ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలి

తెలంగాణ చౌక్, నవంబర్ 13 : సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొంటున్న ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో సమీక్ష సమావేశంలో మాట్లాడారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపాధ్యాయులకు సీఎల్ అనుమతివ్వాలన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ లింగంపెల్లి ప్రమీల, W/o శ్రీనివాస్, R/o. చందుర్తి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క ప్లాటు నెంబరు 4,5 మరియు 6, దీని యొక్క విస్తీర్ణం: 671 చ.గజాలు, దీని యొక్క సర్వేనెంబరు 511/ఇ, చందుర్తి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 13-11-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ బిగుల్ల సంధ్యారాణి, W/o రాజ్ కుమార్, R/o. కందికట్కూర్ గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 298.87 చ.గజాలు, దీని యొక్క సర్వేనెంబరు 45ఆ/1/2/1, కందికట్కూర్ గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 13-11-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ గుడెల్లి రమ, W/o మురళి, R/o. ఓబులాపురం గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 1028.5 చ.గజాలు, దీని యొక్క సర్వేనెంబరు 18, జంగంరెడ్డిపల్లి గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 13-11-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ గంప పవన్, S/o కైలాసం, R/o. బండపల్లి గ్రామం, కోనరావుపేట్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 200.00 చ.గజలు, దీని యొక్క సర్వే నం: 211, నాంపల్లి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 13-11-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా


మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, నవంబర్ 13 : ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానలో జరుగుతున్న ప్రసవాలపై పీహెచ్‌సీల వారీగా సమీక్ష నిర్వహించారు. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి మండలంలో ప్రభుత్వ దవాఖానలో జరుగుతున్న సాధారణ ప్రసవాలు, సీ-సెక్షన్ ప్రసవాలు, అదే సమయంలో ప్రైవేట్ దవాఖానల్లో జరుగుతున్న ప్రసవాల వివరాలను ఆరా తీశారు. జిల్లాలో మే నుంచి అక్టోబర్ వరకు 3206 ప్రసవాలు జరగగా, ప్రభుత్వ దవాఖానలో 1860, ప్రైవేట్ దవాఖానలో 1308 ప్రసవాలు జరిగాయని తెలిపారు. పీఎస్‌నగర్, ఏబీనగర్ అర్బన్ పీహెచ్‌సీ, విలాస్‌నగర్, కొదురుపాక, హన్మాజీపేట, బోయినపల్లి పీహెచ్‌సీ పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా ప్రత్యేక ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచేలా చర్య తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వసంతరావు, మెడికల్ సూపరింటెండెంట్లు పెంచలయ్య పాల్గొన్నారు.

ప్రసవాలు సంఖ్య పెరిగేలా ప్రోత్సహించాలి : జిల్లా విద్యాధికారి

వేములవాడ రూరల్, నవంబర్ 13: ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రోత్సహించాలని జిల్లా వైద్యాధికారి వసంతరావు సూచించారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రోగ్రాం ఆఫీసర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆరోగ్య పథకాలపై ప్రతి ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కల్పించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రజిత, ఎంహెచ్ఎస్ అంజలి, కన్సల్టెంట్ సత్యేంద్రనాథ్, సీహెచ్ బాలచంద్రం, డీడీఎం కార్తీక్, మెడికల్ ఆఫీసర్ దివ్యశ్రీ ఉన్నారు.

రాజన్న ఆలయంలో ఘనంగా తులసీ కల్యాణం

తులసీ కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

వేములవాడ టౌన్, నవంబర్ 13 : కార్తీక శుద్ధ ద్వాదశిని పురస్కరించుకొని బుధవారం రాత్రి రాజన్న ఆలయంలో ఆలయ అర్చకులు తులసీ కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు సురేశ్ ఆధ్వర్యంలో అర్చకులు తులసీ చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పండితులు, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు

ఘనంగా వేణుగోపాలస్వామి కల్యాణం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 13: మండలకేంద్రంలో రుక్మిణీసత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివారికి హోమం, బలిహరణం చేశారు. అనంతరం రుక్మిణీసత్యభామా సమేత ఉత్సవమూర్తులను పురవీధులగుండా ఊరేగించారు. భక్తులు మంగళహారతులు పట్టారు. అనంతరం అశ్విని దవాఖాన వైద్యులు సత్యనారాయణస్వామి అన్నదానం చేశారు. వేదపండితులు బీటుకూరి గోపాలచారి, నవీన్‌చారి రాచర్ల దయానంద శర్మ, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి తోట ఆగయ్య, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నేవూరి వెంకటరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్ చైర్మన్ గంట వెంకటేశ్, పలువురు ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు హాజరయ్యారు.

కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

'హెల్త్ సెంటర్లతో నిధులు దుర్వినియోగం'

కోనరావుపేట, నవంబర్ 13 : భవన నిర్మాణ రంగ వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను హెల్త్ సెంటర్ల పేరుతో దుర్వినియోగం చేస్తున్నారని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి ఆరోపించారు. కనగర్తిలోని పంచాయతీ కార్యాలయంలో వెల్ఫేర్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెల్త్ సెంటర్‌ను బుధవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ నామమాత్రంగా ఆరోగ్య పరీక్షలు చేస్తామని చెపుతూ హెల్త్ సెంటర్లను నిర్వహిస్తోందన్నారు. ఈ హెల్త్ సెంటర్‌కు రూ.3500ను ఖర్చు చేస్తూ అవసరంలేని ఆరోగ్య పరీక్షలు చేసి, నిధులను వృథా చేస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు హెల్త్ సెంటర్లను రద్దు చేసి, కార్మికులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే హైదరాబాద్ కేంద్రంగా కార్మికులంతా ఆందోళనలు చేపడతామన్నారు.

వీర్నపల్లిలో తాగునీటి కష్టాలు

వీర్నపల్లి, నవంబర్13: మండల కేంద్రంలోని గణేశ్‌నగర్ కాలనీ వాసులు తాగునీటి కోసం కష్టాలు పడుతున్నారు. పంచాయతీ పాలక వర్గం లేకపోవడంతో అధికారుల నిర్లక్ష్యానికి తాగునీటి కోసం తండ్లాట తప్పడంలేదు. పంచాయతీ ఒక వాటర్ ట్యాంకర్ నీటిని అందించడంతో కాలనీవాసుకు నీటి వసతి సరిగా అందడంలేదన్నారు. నాలుగు రోజుల నుంచి మహిళలు నీటి కోసం కష్టాలు పడుతున్న ప్రత్యేక అధికారులు సరైన ఏర్పాట్లు చేయడం లేదని మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి కష్టాలను తీర్చాలని మహిళలు వేడుకుంటున్నారు.

విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించాలి

కలెక్టరేట్, నవంబర్ 13: విద్యార్థులు నిత్య జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగడానికి నిత్యం నూతనంగా ఆలోచనలు చేస్తూ తమ ప్రతిభను ప్రదర్శించాలని పద్మశాలీ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నంచందర్ అన్నారు. ఈ మేరకు బుధవారం పోపా రాజన్నసిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్) కోసం శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించినట్లు పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నంచందర్ తెలిపారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ శిక్షణ తీసుకొని ప్రభుత్వం అందించే స్కాలర్షిప్‌ను పొందాలని ఉంటుందన్నారు. పోపా ప్రతినిధులు గాజుల ప్రతాప్, భైరి రవీందర్, మచ్చ ఆనందం, చేరాల తిరుపతి, దూడం మనోహర్, ప్రకాశ్, తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఇల్లంతకుంట, నవంబర్ 13 : మండలంలో వంతడుపుల గ్రామ శివారులోని బిక్కవాగు నుంచి బుధవారం మధ్యాహ్నం ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై కదిరె శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రావాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంతడుపుల గ్రామానికి చెందిన చింతకింది నర్సయ్య, రమని బాబు, కందికట్కూర్ గ్రామానికి చెందిన బీ అరుణ్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కులవృత్తిని కాపాడండి

వేములవాడ, నవంబర్ 13 : గౌరవంగా చేసుకుంటున్న తమ కుల వృత్తిని కాపాడాలని కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యకు నాయీ బ్రాహ్మణులు బుధవారం వినతి పత్రం అందజేశారు. మూడు రోజులుగా బార్బర్ దుకాణాలు బంద్ చేసి, తమకు న్యాయం చేయాలని చేస్తున్న నిరసన, వేములవాడలో కార్పొరేట్ స్థాయి బార్బర్ షాప్ ఏర్పాటుపై కొండ దేవయ్యకు వివరించామని తెలిపారు. దీనికి ఆయన స్పందించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గడ్డం నవీన్, ఉపాధ్యక్షులు. సారంపల్లి సంతోష్, ఇన్నారం రమేశ్, కార్యదర్శి వెల్చాల శ్రీకాంత్, అమృత అనిల్, లక్ష్మణ్, నర్సింహులు. తిరుపతి, రమేశ్ , శ్రీధర్, మహేశ్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

బోయినపల్లి, నవంబర్ 13 : బోయినపల్లి, కోరెం, బూర్గుపల్లి, తడగొండ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్ యాదవ్ సందర్శించి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని అక్కడి సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో ఐకేపీ, సింగిల్‌విండో ఆధ్వర్యంలో జరుగుతున్న కేంద్రాలను ఆయన పరిశీలించి, సూచనలు, సలహాలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు.

వ్యసనాలకు అలవాటు పడొద్దు

బోయినపల్లి, నవంబర్ 13 : యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి కోరెం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో యువతకు, గ్రామస్థులకు సైబర్ నేరాలపై, గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మృతి

రుద్రంగి, నవంబర్ 13: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఒద్యారపు మోహన్ (45) బుధవారం ఉదయం గుండెపోటు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒద్యారపు మోహన్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని, హైదరాబాద్‌లో ఓ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.కాగా,బాధిత కుటుంబాన్ని నాయకులు పరామర్శించారు.

బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ

చందుర్తి, నవంబర్ 13: ఎన్గల్ మాజీ ఎంపీటీసీ మాదాసు కవిత ప్రసాద్ తల్లి దేవవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా , గురువారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త రామస్వామికి బైపాస్ సర్జరీ అవ్వడంతో విషయం తెలుసుకొని ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ప్యాక్స్ చైర్మన్ జలగం కిషన్ రావు,నాయకులు జనార్ధన్, రాజు, స్వామి, సమీర్ మధు ఉన్నారు.

దశదిన కర్మకు హాజరైన కొండూరి

గంభీరావుపేట, నవంబర్ 13 : మండలంలోని శ్రీగాధకు చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు తండ్రి దశదిన కర్మ కార్యక్రమానికి బుధవారం నాప్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు హాజరయ్యారు. వారి తండ్రి నర్సయ్య చిత్రపటానికి కొండూరితో పాటు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పూలమాలలు వేసి, నివాళులర్పించారు. వారితో నేతలు ఓరుగంటి నర్సింహులు, నాగారపు దేవేందర్, లక్ష్మణ్, అందె సుభాష్, సుధాకర్ ఉన్నారు.

కాళోజీకి ఘన నివాళి

వేములవాడ, నవంబర్ 13: పట్టణం న్యూ అర్బన్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో కాళోజీ 22వ వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉద్యమం ఊపిరిగా కాళోజీ జీవించారని గుర్తుజేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఉపాధ్యాయులు దరిశెట్టి లక్ష్మీనారాయణ, బుడంగారి విజయ, విద్యార్థులు ఉన్నారు.

విశ్వబ్రాహ్మణులుగానే పరిగణించాలి

వేములవాడ, నవంబర్ 13 : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల సామాజిక సర్వేలో విశ్వబ్రాహ్మణులను ఐదు కులాలుగా విభజించి చేస్తున్న సర్వేను సవరించాలని విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. విశ్వబ్రాహ్మణులను ఐదు కులవృత్తిగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక కుల సర్వే నంబర్లలో 75, 76, 77, 78 కాలంలో వృత్తులను కులాలుగా చూపుతున్నారని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులం బీసీ బీ గ్రూప్ సీరియల్ నంబర్ 21గా ఉన్నందున సమగ్ర కుల గణ సర్వేలో వృత్తులను కులాలుగా చూపించి వేరు చేస్తున్నందున సవరణ చేసి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులంగా చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

అక్రమ కలప పట్టివేత

చందుర్తి, నవంబర్ 13: మండల కేంద్రంలోని ఓ ఇంట్లో కలప అక్రమంగా నిల్వ చేశారన్న సమాచారం మేరకు బుధవారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాఘవేందర్ రావు సిబ్బందితో కలిసి సోదాలు చేశారు. మండల కేంద్రానికి చెందిన రాజయ్య ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన ఏడు కలప దుంగలను పట్టుకొని స్వాధీనం చేసుకొని, రూ. 25 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు అనిత,అనిత సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి

వేములవాడ రూరల్, నవంబర్ 13 : వేములవాడ రూరల్ మండలం లింగంపల్లికి చెందిన కొలిపాక రోషిని (26) రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లికి చెందిన కొల్లిపాక సుమన్‌కు సిరిసిల్లకు చెందిన రోషిని వివాహం కాగా, హైదరబాద్‌లో నివాసం ఉంటుందని, మూడు రోజుల క్రితం వేములవాడ, కోరుట్లలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని బుధవారం ఉదయం సిరిసిల్ల నుంచి సుమన్ భార్య రోషిని కుతూరు వైష్ణవితో కలిసి కారులో హైదరాబాద్ పయణమయ్యారు. హైదరాబాద్‌లోని హౌటర్‌రింగ్‌రోడ్డులో వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు లారీని ఢీకొనడంతో సుమన్, వైష్ణవికి స్వల్ప గాయాలయ్యాయి. రోషిణికి తీవ్ర గాయాలు కావడంతో దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందింది. దీంతో లింగంపల్లిలో విషాదఛాయలు నెలకొన్నాయి.

అలరించిన కల్చరల్ మీట్

సిరిసిల్ల రూరల్, నవంబర్ 13: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి మండలం జిల్లెలలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్‌రామ్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి కల్చరల్ మీట్ అలరించింది. ఈ మేరకు బుధవారం నిర్వహించిన లైబ్రరీ ఈ వెంట్‌లో ఇంగ్లిష్, తెలుగు, పోయం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆర్ట్స్ విభాగంలో మోనో యాక్టింగ్, సోలో ఫోక్‌డ్యాన్స్, వన్‌ఆర్ట్స్ ప్లే, గ్రూప్ ఫోక్ డ్యాన్స్‌లు అలరించాయి. అదే విధం గా క్రియేటివ్ ఆర్ట్స్‌లో కాలేజ్, పాస్టర్ మేకింగ్, కార్టూనింగ్ ఆకటుకున్నాయి. నేటితో కల్చరల్ మీట్ ముగిసినట్లు కళాశాల డీన్ సత్యనారాయణ తెలిపారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

కోనరావుపేట, నవంబర్ 13 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డీవో రాజేశ్వర్ సూచించారు. మామిడిపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాలలో అధికారులు నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. తప్పులు లేకుండా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. ప్రజల నుంచి స్వచ్ఛందంగా మాత్రమే సమాచారం తీసుకోవాలని ఆదేశించారు.

కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

ముస్తాబాద్, నవంబర్ 13: ఇంటి, గ్రామ రక్షణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఎస్ఐ గణేశ్ పేర్కొన్నారు. మండలంలోని పోతుగల్‌లోని ఎల్లమ్మ ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, ప్రారంభించారు. గౌడ సంఘం అధ్యక్షుడు బాధవేని శ్రీనివాస్ గౌడ్, బాధవేణి స్వామి గౌడ్, కోళ్ల కృష్ణా గౌడ్, చేపూరి అంజయ్య గౌడ్, జిల్లెల్ల రవీందర్ గౌడ